



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 14 జూలై 2025 పేజీలు 8

# ప్రజా సంక్షేమమే మా ధ్యేయం

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 12) : ప్రజా సంక్షేమమే ధ్యేయమని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని పల్ వార్డులలో 8.46 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డితో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, తుర్కయంజాల్ మున్సిపాలిటిని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతున్నామన్నారు. సుమారు 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మున్సిపాలిటీలో కొత్తగా ఏర్పడిన కాలనీలలో అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. అమరేందర్ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కాకుమాను సునీల్, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, మేతరి అనురాధ దర్శన్, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, పుల్లగుర్రం కీర్తన విజయానంద్ రెడ్డి, గుండా భాగ్యమ్మ ధనరాజ్, నాయకులు వంగేటి గోపాల్ రెడ్డి, పన్నాల మధుసూదన్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి,దాసరి సుధాకర్ రెడ్డి,బొక్క వంశీధర్ రెడ్డి, రాగ్యా నాయక్, గుడ్ల అర్జున్, మున్సిపల్ అధికారులు డి ఈ బిక్షపతి,ఏ ఈ చంద్రశేఖర్ రెడ్డి,ఆర్ ఓ శ్రీనివాస్, వినయ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లేడులో అంగరంగ వైభవంగా బోనాల పండుగ

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:13): జిల్లేడు గ్రామంలో ఆదివారం నాడు అంగరంగా వైభవంగా బోనాల ఉత్సవాలు ఘనంగా జరిపారు. జిల్లేడు గ్రామస్థులు అందరూ కలిసి ఐకమత్యంతో కలసి ఘనంగా బోనాల పండుగ జరిపారు. ఈ కార్యక్రమంలో పదకంటి వెంకటేశ్, బెక్కెం శేసిదర్, మాజీ సర్పంచ్ బాబు రావు, పొట్టి బాల్ చెందాయ్య, నవీన్ పటేల్, జిల్లేడు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# వైల్డర్‌నెస్ విచారణలో అధికారులు ఏం తేల్చారు...?

▶▶ వైల్డర్‌నెస్ రిసార్ట్‌లో బోటు ప్రమాదంపై విచారణ చేసిన అధికారుల బృందం

▶▶ కలెక్టర్ వద్దకు రెండూ రోజుల్లో చేరనున్న అధికారుల నివేదిక ...! ▶▶ చర్యలుంటాయా...?గమ్మునుంటారా...?



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూలై13):వికారాబాద్ సర్పన్‌పల్లి ప్రాజెక్టు సమీపంలో ఉన్న వైల్డర్‌నెస్‌లో ఇటీవల బోటింగ్ చేస్తూ ఇద్దరూ బీహర్ మహిళలు మృతి చెందిన నేపథ్యంలో వైల్డర్‌నెస్ రిసార్ట్‌లో విచారణ చేపట్టి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ 7 గురు జిల్లా అధికారులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీలో డిపిఓ జయసుద,వికారాబాద్ ఇరిగేషన్ ఈఈ,వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర,ఏడీ సర్వేయర్ రాంరెడ్డి,జిల్లా యూత్ మరియు స్పోర్ట్స్ అధికారి ,జిల్లా వెటర్నరి అనిమల్ అస్‌బెండరీ అధికారి సదానందం,వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మీనారాయణలు ఉన్నారు. జిల్లా కలెక్టర్ నియమించిన కమిటీ సభ్యులు శుక్రవారం వైల్డర్‌నెస్ రిసార్ట్‌లో తనీఖీలు నిర్వహించారు. రిసార్ట్‌లో తనీఖీలు చేసిన అధికారుల బృందం ఏం తేల్చారోనని ప్రజలు వేచిచూస్తున్నారు. అధికారుల తనీఖీల్లో రిసార్ట్ యాజమాన్యం బోటింగ్‌కు అనుమతులు తీసుకున్నారా లేక అక్రమంగా చేపడుతున్నారా అనే విషయం అధికారుల నివేదికలో తెలియాల్సి ఉంది. ఒక వేళ అధికారుల విచారణలో రిసార్ట్ నిర్వహకులు సర్పన్‌పల్లి ప్రాజెక్టులో అక్రమంగా, ఎలాంటి అనుమతులు లేకుండా బోటింగ్ నిర్వహించినట్లయితే రిసార్ట్ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో తెలియాల్సి ఉంది. అక్రమంగా బోటింగ్ చేపట్టినట్లు తెలితే నిర్వహకులపై ఎలాంటి కేసులు నమోదు చేస్తారో వేచి చూడాలి. అదే విధంగా రిసార్ట్ నిర్మాణం కూడా ప్రభుత్వ భూమిలో ఉన్నట్లు ఆరోపణాలు చాలా కాలంగా ఉన్నాయి. అంతేకాకుండా అక్రమ నిర్మాణంపై అప్పట్లో ప్రతికల్లో కథనాలు వచ్చిన గ్రామస్థులు ప్రశ్నించిన అప్పుడున్న అధికారులు ప్రజాప్రతినిధుల ఆదేశాలతో అటూ వైపు కన్నెత్తి చూడలేదు. రిసార్ట్ నిర్వహకులు ప్రశ్నించిన గ్రామస్థులపై దాడులు కూడా చేయించారు. మరి ఇప్పుడు చేపట్టిన అధికారుల కమిటీ విచారణలో రిసార్ట్ నిర్మాణం ప్రభుత్వ భూమిలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తిస్తే అట్టి నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూలుస్తారా..?అట్టి భూమిని స్వాధీనం చేసుకుంటారా..? లేక గతంలో మాదిరిగానే ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లకు తలొగ్గి గమ్మునుంటారా అనే అనుమానం కూడా ప్రజలకు కలుగుతుంది. కలెక్టర్ ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ బృందం విచారణ పూరైంది. అధికారులు ఎవరి శాఖకు వారు రిపోర్ట్‌ను తయారు చేసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు అందజేశారు. అధికారులు అందజేసిన నివేదిక ఆధారంగా కలెక్టర్ రిసార్ట్‌పై చర్యలు తీసుకుంటారా లేదా అని వేచి చూడాలి.

**★రెండూ రోజుల్లో కలెక్టర్‌కు నివేదిక అందజేస్తాం : ఆర్డీఓ వాసుచంద్ర**

వైల్టర్‌నెస్ రిసార్ట్‌లో చేపట్టిన విచారణ పూర్తి అయ్యింది. రెండూ రోజుల్లో నివేదికను కలెక్టర్‌కు అందజేస్తాం.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అరుహ్లైన పేదలకు ఇండ్లు

★ మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్
★ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న స్థానిక నేతలు
★ బోడుప్పల్ నగర మాజీ మేయర్ అజయ్ యాదవ్
★ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్
★ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న స్థానిక నేతలు
★ 24 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్
★ 25 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పద్మా రాములు
★ బోడుప్పల్ కార్పోరేషన్‌లోని 24,25 డివిజన్‌లలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

2 లో



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అర్హులైన పేదలకు ఇండ్లు



మేడిపల్లి, మేజర్ న్యూస్ ( జూలై 13): సొంతిల్లు ఉండాలన్న ప్రతి పేదోడి కలను ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24,25 డివిజన్లో వజ్రేష్ యాదవ్ బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్ పోగుల నర్సింహ్మారెడ్డి,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్,మాజీ కార్పొరేటర్లతో కలిసి పరిశీలించారు. త్వరగా ఇల్లు నిర్మిస్తే ప్రభుత్వం నుంచి చెక్కులను పంపిణీ చేయిస్తానని హామీ ఇచ్చారు.డివిజన్ లో నెలకొన్న సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల ప్రతి పేదవాడికి కడుపు నిండా తిండి దొరుకుతోందని తెలిపారు. వానాకాలం సీజన్లో పంట పెట్టుబడి కోసం రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఇల్లు లేని వారు ఉండకూడదనే లక్ష్యంతో ప్రతిఒక్కరికీ ఇల్లు ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే తమ ప్రభుత్వ అభివృద్ధి చేస్తున్నదని చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, తమ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యం ఇచ్చి, వారిని కోటీశ్వరులుగా చేయాలని సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు రాపోలు రాములు బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా మాజీ కార్పొరేటర్లు, బొమ్మక్ కళ్యాణ్ కుమార్, జక్కల పద్మా రాములు, గుర్రాల రమా వెంకటేష్ యాదవ్, రాసాల వెంకటేష్ యాదవ్, వెంకటేష్ గౌడ్,దానగళ్ళ యాదగిరి, తూర్పాటి యాదయ్య సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కుటుంబ గొడవలను తెలంగాణపై రుద్దొద్దు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కెసిఆర్ కుటుంబ గొడవలను తెలంగాణపై రుద్దొద్దని, ఆయన కుటుంబ సభ్యులు మీడియా సంస్థలపై చేస్తున్న దాడులు కేసీఆర్ ఆడిస్తున్న డ్రామా అని కేంద్ర మాజీ ఎంపీ, అఖిల భారత బంజారా సేవ సంఘ్ సలహాదారుడు రవీందర్ నాయక్ అన్నారు. ఆదివారం హైదరగూడ, ఎన్ఎస్ఎస్ భవనంలో బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ జగన్నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగయ్య, ఎస్సీ దళిత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గురుమూర్తిలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కెసిఆర్ అండ్ కో సభ్యుల గర్వం ఇంకా తగ్గలేదని అన్నారు. కల్వకుంట్ల కుటుంబం పదేళ్లు తెలంగాణను దోచుకుందని అన్నారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కెసిఆర్ నోరు తెరిచి తనపై వస్తున్న ఆరోపణలపై అధికారులకు సహకరించాలని అన్నారు. కాలేశ్వరం కెసిఆర్ కుటుంబానికి ఏటీఎంలా తయారైందని కాగ్ చెప్పిన విషయాన్ని గుర్తించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను అభినందిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వస్తున్న ఆదరణను సహించలేక, కెసిఆర్ కొత్త డ్రామాలకు తరలిపాడని ఆందోళన వ్యక్తం చేశారు. మీడియాపై కేసీఆర్ కుటుంబ సభ్యులు చేస్తున్న దాడులను ఖండిస్తున్నానని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో బీసీల ఆత్మ గౌరవం కాంగ్రెస్ పాలనలో రెట్టింపు అయిందని అన్నారు.

# శివసత్తుల పూనకాలు...పోతరాజుల విన్యాసాలు

## శ్రీరామ కాలనీలో వైభవంగా బోనాల ఉత్సవాలు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 13): ఆషాడ మాస బోనాలను పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీరామ కాలనీలో ఆదివారం బోనాల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మహిళలు ఉదయాన్నే సాంప్రదాయ దుస్తులు ధరించి శ్రీరామ కాలనీలోని అమ్మవారి ఆలయాలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఉత్సవాలలో భాగంగా శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలతో పోచమ్మ,దుర్గమ్మ, ముత్యాలమ్మ ఆలయాలలో మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. కాలనిలోని యువకులు డీజే ఆటపాటలు, డప్పు చప్పులతో అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్ తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలోని ప్రజలు, భక్తులు, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ మేరకు శ్రీరామ కాలనీలోని అమ్మవారి దేవాలయ కమిటీ సభ్యులు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# సమగ్ర సంపూర్ణ కళ నాటకం

### తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ





రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 13 : సమగ్ర సంపూర్ణ కళ నాటకమని తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. సురభి ఆర్. పద్మజ వర్మ 60 వసంతాల నటనా మహోత్సవ సందర్భంగా సన్మాన సభ తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో వేంకటేశ్వర సురభి థియేటర్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మామిడి కృష్ణ పాల్గొని పద్మజ వర్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సురభి నాటక సమాజం దశబ్ద కాలంగా తెలుగు జాతికి నాటకాలను అందిస్తున్నారని తెలిపారు. ఎన్ని బాధలు వచ్చిన వారసత్వ సంపదను రాబోవు తరానికి అందించాలని ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. పద్మజ వర్మ 60 ఏండ్లలో 8 వేల నాటకాలకు పైగా నటించగా అందులో 3 వేలకు పైగా శ్రీకృష్ణుని పాత్రలో నటించి ప్రేక్షకుల మన్ననలు పొందారని కొనియాడారు.పద్మజ వర్మ ఒక నటిగా, గాయనిగా, నర్తకిగా, దర్శకురాలుగా నాటకరంగంలో తనదైన శైలిలో విశేష సేవలందిస్తున్నారని కీర్తించారు.

# మౌలాలి దర్గాకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలి





మల్కాజిగిరి,మేజర్ న్యూస్: చారిత్రాత్మక మౌలాలి దర్గాకు ఉచిత విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని దర్గా కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు ఆదివా రం వారు, మౌలాలికి చెందిన బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అదే విధం గా అదనంగా బోర్ వెల్ వేయించాలని కోరా రు. గీతానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక లు బైలా ప్రకారం నిర్వహించుకునేందుకు తమకు సహకరించాలని ఆ కాలనీ వాసులు కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే రాజశేఖ ర్ రెడ్డి, సంబంధిత అధికారులతో మాట్లాడా రు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకా రులు, సీనియర్ నాయకులు మోనార్ భాగ్యా నందరావు, ఎండి ఉస్మాన్, అమీనుద్దీన్, హబీబుద్దీన్, వంశీముదిరాజ్, హబేద్, నవాబ్, పవన్ కుమార్,నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

## కోట శ్రీనివాసరావుకి బండారు దత్తాత్రేయ నివాళి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాజీ ఎమ్మెల్యే సినీ రంగంలో విశిష్టమైన స్థానం ఏర్పరుచుకున్న కోట శ్రీనివాసరావు నివాసానికి ఆదివారం వెళ్లి ఆయనకు పుష్పాంజలులు అర్పించారు. అనంతరం కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను సాంత్వనపరిచిన గవర్నర్ దత్తాత్రేయ, ఆయన మరణం ఒక పార్లమెంట్ మరియు సినీ రంగానికి తీరని లోటుగా అభివర్ణించారు. కోట గారి జీవితం అనేక పాత్రల ద్వారా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిందని పేర్కొన్నారు.



# జూబ్లీహిల్స్‌లో బీసీల రిజర్వేషన్‌పై సంబరాలు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడంపై జూబ్లీహిల్స్ కంటెస్ట్ ఎం.ఎల్.ఏ జి.మురళి గౌడ్ ఆధ్వర్యం లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తులు కృష్ణానగర్‌లో భారీ బాణాసంచా కాల్చుతూ, స్థానికులు అట్టహాసంగా సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమానికి కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు మంచి పదవులు రావాలనే ఆశయంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని మద్దతుగా ప్రజలు వీధుల్లోకి వచ్చి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరంతో ప్రజలకు మేలు : బీజేపీ రూరల్ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్

### లయన్స్ క్లబ్, బీజేపీ నేతల సమన్వయంతో దమ్మాయిగూడ శివానందపురిలో వైద్య శిబిరం నిర్వహణ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ జూలై,13):మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని శివానందపురి కాలనీలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. శ్రీ కనుకదుర్గా మాత ఆలయ ప్రాంగణంలో లయన్ ఆర్.ఎస్. వాసు (జోన్ చైర్‌పర్సన్) ఆధ్వర్యంలో, బీజేపీ సీనియర్ నాయకుల సహకారంతో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం కొనసాగింది.ఈ శిబిరంలో డాక్టర్ ప్రసన్నలక్ష్మి (మాతృత్వ హాస్పిటల్), వైఎస్ లాబ్స్ క్లినికల్ డైగ్నోస్టిక్స్ బృందం వైద్య సేవలు అందించారు. కార్యక్రమ నిర్వహణకు లయన్ టి. రమేష్ కుమార్ (రీజియన్ చైర్‌పర్సన్) సహకారం అందించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ మాట్లాడుతూ “ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఆరోగ్యమే మొదటి సంపద. కాలనీల్లో నివసించే ప్రజలు ఇటువంటి ఉచిత ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోవాలి. ఇతరుల విజయాన్ని అంగీకరించగలిగినవాడు, వారి ఆనందంలో తన ఆనందాన్ని వెతుక్కోగలిగినవాడే నిజమైన ఆరోగ్యవంతుడు,” అని పేర్కొన్నారు.పేద ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ జయహో లెజెండ్స్ బృందానికి, శిబిర నిర్వాహకుడు ఆర్.ఎస్. వాసును బుద్ధి శ్రీనివాస్ పటేల్ శాలువాతో సత్కరించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో.. బిజెపి జిల్లా నాయకులు గాలి సంపత్ యాదవ్, దమ్మాయిగూడ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు తోట నరేష్ పటేల్, బాలాజీ నగర్ సౌత్ బిజెపి అధ్యక్షులు కమల్, దమ్మాయిగూడ బిజెపి సీనియర్ నాయకులు చక్రపాణి,లక్ష్మారెడ్డి మరియు లయన్స్ క్లబ్ బృందం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ బీసీల పక్షపాతి పార్టీ : బొమ్మలపల్లి నరసింహులు యాదవ్

**- బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే**

**- టిపిసిసి నేతలకు నరసింహులు యాదవ్ కృతజ్ఞతలు**



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూలై 13):దేశ రాజకీయాల్లో బీసీలకు న్యాయం చేయడంలో కాంగ్రెస్ పార్టీది అపూర్వ పాత్ర అని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం శామీర్‌పేటలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ “బీసీలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే,” అని స్పష్టం చేశారు. దేశంలోనే తొలిసారి తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు.
ఇది వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలననుండి ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు కొనసాగుతున్న బీసీల పట్ల కాంగ్రెస్ నిబద్ధతకు నిదర్శనమన్నారు.“23 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడమే కాక, టీపీసీసీ అధ్యక్ష పదవిని ఒక బీసీ నేతకు కట్టబెట్టడం అభినందనీయం” అని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి వచ్చిన బీసీ రిజర్వేషన్ పాలసీ వెనుక రాహుల్ గాంధీ దృష్టి, సంకల్పం ఉందన్నారు.ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం

**★ పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి**



దోమ, మేజర్ న్యూస్ (జులై 13)ః దోమ మండలంఅనుబంధ గ్రామం ఉథన్ రావుపల్లి గ్రామానికి చెందిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారురాలు అయిన సయ్యద్ మైనొద్దీన్ కు మంజూరైన 60 వేల చెక్కును నీరటి అనురాధ 18 వేయిల చెక్కును ఉదన్ రావు పల్లి గ్రామ యువ నాయకులు కృష్ణ, రమేష్, శేఖర్, చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని, వారి క్షేమం కోసమే అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతునాయి. ఈ కార్యక్రమంలో గొల్ల ఎల్లప్ప,గొల్ల గోపాల్, గుడిసె ఆంజనేయులు, గుడిసె గోపాల్,నిరటి నర్సింలు,ఈ కార్యక్రమంలో పాల్గొని చెక్కులు అందజేశారు.

## రెండు లక్షల ఎల్ఓసిచెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు



ధారూర్, మేజర్ న్యూస్ (జూలై 13)ః ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వికారాబాద్ లో మండల పరిధిలోని మున్నూర్ సోమారం గ్రామానికి చెందిన బైండ్ల సువర్ణ కు 2 లక్షల ఎల్ఓసి ని తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చొరవతో అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాన్ సింగ్ ,మార్కెట్,కమిట్ కమిటీ చైర్మన్ కొత్తపల్లి విజయ భాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకుడు బుజ్జయ్య గౌడ్,మున్నూరు సోమవారం మాజీ ఎంపిటిసి రవి, మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత

**ఎస్ఐ రమేష్ కుమార్**




కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 13)ః ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని శనివారం అర్ధరాత్రి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎర్ర మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## 15న వికారాబాద్ జిల్లాకు మందకృష్ణమాదిగ రాక



దోమ, మేజర్ న్యూస్ (జులై 13)ః తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులకు 6000. వేల రూపాయలు. వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ 4000 రూపాయలు పెంచాలని డిమాండ్ తో జులై 15 న వికారాబాద్ జిల్లా కేంద్రంలో సభ నిర్వహిం చనున్నారని దోమ మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షు లుబొంపల్లి వెంకటేష్ ఆదివారం నాడు ఆయన మాట్లా డుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వస్తారు కావున దోమ మండల అన్ని గ్రామాల లో వికలాంగులు వృద్ధులు వితంతువులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# స్థానిక ఎన్నికల్లో 42 శాతం బి.సి.లకు రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలి

**బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి**



ధారూర్, మెజర్ న్యూస్ (జూలై 13)ః స్థానిక ఎన్నికల్లో 42 శాతం బి.సి.లకు రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలనిబీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు పట్లొల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీల కు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని విలేకరుల సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎన్నికలలో 42 శాతం బిసి.రిజర్వేషన్ ను వెంటనే చట్ట బద్దత కల్పించి స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ బి.సి.లకు ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమలో బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవేందర్, బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఉప్పు చంద్రమౌళి, సీతగారి లక్ష్మయ్య ఈడిగి చిన్నయ్య గౌడ్, పోటరీ చెన్నయ్య యాదవ్, అంజయ్య ,ఈడిగి గోవిందరాజు గౌడ్(యాత్ర), మండల నాయకులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేయాలి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా కాలనీలలో ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టిం చి, పూజలు చేయాలని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు. మౌలాలి డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్ కాల నీలో ‘గణ అసోసియేషన్’ కమిటీ ఆధ్వర్యం లో ప్రతి సంవత్సరం మాదరిగానే ఏర్పాటు చేసే భారీ మట్టి వినాయకుడి విగ్రహా నిర్మా ణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కొబ్బరి కాయకొట్టి ప్రారంభించారు. అనంత రం కార్పొరేటర్ మాట్లాడుతూ..

వినాయక చవితి పండుగ సందర్భంగా ‘గణ అసోసియే షన్’ ఆధ్వర్యంలో ప్రతి యేటా గణేష్ నవరా త్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారని తెలిపారు. వినాయకుడి మట్టి విగ్రహాన్ని కాలనీలోనే తయారు చేసి, ఇక్కడే ప్రతిష్టించి గణనాధుడికి భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమా లు నిర్వహిస్తుండటం మనందరికీ తెలిసిందే నన్నారు.

### సర్టిఫికెట్లు పోయినవి

కమ్మరి రిషికేష్ చారి s/o రవి చారి చిరునామా ఇంటి నంబరు 8-51 హైదర్‌షాకోట్ గ్రామం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పోరేషన్, రంగారెడ్డి జిల్లాలో ఉండే నేను PINEGROVE COLLEGE నుండి హైదర్‌షాకోట్‌లోని ఇంటికి వెళ్తున్న సమయంలో నా యొక్క టెన్త్ క్లాస్ మెమో పోయింది ఎవరికైనా దొరికితే 7893594913 నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరని మనవి.

# స్థానిక సంస్థల ఎన్నికలతో బీఆర్ఎస్ ఖేల్ ఖతం

▶▶ మాజీ జడ్పీటీసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి ▶▶ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంట గెలిచి బయటకు రావాలి



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 13): రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో బీఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతమవుతుందని కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి అన్నారు. కేశంపేట మండలం కొత్తపేటలో ఆదివారం మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గుండె రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండలంలోని కాకునూరులో శనివారం ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు. లిక్కర్ స్కాంలో ఆరు నెలలు జైలుకు వెళ్లిన కవిత రాష్ట్రం గురించి, అభివృద్ధికి గురించి మాట్లాడడం చాలా సిగ్గు చేటుగా ఉందన్నారు. ఇదివరకు 10 ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు కవితకు గుర్తుకు రాని బీసీల రిజర్వేషన్, అభివృద్ధి గురించి ఇప్పుడు మాట్లాడడం ఎంత వరకు కరెక్టో తెలంగాణ సమాజం అలోచిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ కుటంబం దోచుకోవడం, దాచుకోవడం పాలసీతో పనిచేశాయని విమర్శించారు. కవిత ముందు తన స్థాయిని తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని, సీఎం రేవంత్‌రెడ్డి గురించి మాట్లాడే అర్హత ఆమెకు లేదన్నారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉండి చేయలేని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేవలం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో చేసి చూపించిందని గుర్తు చేశారు. మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుండె రాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు జూలపల్లి అనసూయమ్మలు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, కవితలతో పాటు మరి కొందరు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే ముందు 10 ఏండ్లల్లో మీరు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, మీరు ఏమి చేయకపోవడంతోనే రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారనే విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం ఇంటింటికో ఉద్యోగం, నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి హామీలు ఏమయ్యాయని బీఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేవలం కేసీఆర్ కుటంబం, మంత్రులు, ఎమ్మెల్యేలు బాగు పడ్డారే తప్పా రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. కేసీఆర్ కుటుంబంలో మాత్రం కొడుకు, కూతురు, అల్లుడుతో పాటు అరడజను మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. కేసీఆర్ కుటుంబం రాష్ట్రంలో చేసిన ఆకృత్యపు పనులు భరించలేకే అధికారంలోంచి దింపారన్న విషయం మరిచిపోతున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు అరుణ, సుజాత, కళమ్మ, అస్మా, లలిత, సువర్ణ, లక్ష్మీ, మణెమ్మ, నర్సమ్మ, చెన్నమ్మలు పాల్గొన్నారు.

# రావిర్యాలలో నేను ఉన్నానని ముందుకు వచ్చిన ధీమా నిలయ్య

## గ్రామములో తీవ్ర తాగునీటి ఎద్దడిని చూసి మనసు చలించి తన స్వంత కర్చులతో బోరు బావి త్రవించారు

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:13): మండల పరిధిలోని రావి ర్యల లో ఆదివారం నాడు ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ధీమా నిలయ్యా మానవతా దృక్పథంతో బోరు వేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ మన గ్రామములో తాగునీటి కొరత ఏర్పడింది. అందుకు నేనున్నానని ముందుకొచ్చి ఆదివారం నాడు బోరు వేయించిన ధీమా నీలయ్యా కు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామములో మునుముందు ఏ సమస్యా వచ్చిన నేను ఉన్నానని ముందుకు రావాలని గ్రామస్తులను ఆయన కోరారు. గ్రామములోని సమస్యలను ఎవరో వస్తారని వారికోసం ఎదురుచూడడం మంచిది కాదని ఆయన అన్నారు. మన సమస్యలను ఎవరో ముందుకు వచ్చి సహాయసహకారాలు అందచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్



ప్రసిడెంట్ భాస్కర్. రామకృష్ణ, కావాలి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, తాజా, నర్సింలు జగన్, సుధాకర్, శ్రీ శేలం, మహేశ్, మౌలానా, గిరి, కృష్ణ శివ ప్రశాధ్, కుమార్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

▶▶ ఎమ్మెల్యే కాలే యాదయ్య

▶▶ ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



చేవెళ్ల, మేజర్‌నూ ్యస్ (జూలై 13) ఃప్రతి ఒక్కరు అధ్యాత్మిక చింతన అలవార్చుకోవాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని చంద్రరెడ్డి నగర్, వీరభద్ర, సాయిక్రిష్ణ, టీచర్స్ కాలనీ, రంగారెడ్డి కాలనీలతో పాటు ఈర్లపల్లి గ్రామంలో పోచమ్మ బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కాలనీల మహిళలు బోనాలను అందంగా ముస్తాబ్ చేసి పోతురాజుల విన్యాసాలు, ఆటపాటలతో బోనాల ఊరేగింపు చేపట్టి గ్రామదేవతల ఆలయాలకు చేరుకుని నైవేద్యం సమార్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించిందన్నారు. ఆషాడమాసంలో నిర్వహించే బోనాలు పండగ అంటేనే తెలంగాణ ప్రజలు ఎంతో సంతోషంగా, సందడిగా జరుపుకుంటారని తెలిపారు. బోనాల పండుగను అందరు కలిసికట్టుగా ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మెన్ దేవర సమతావెంకట్‌రెడ్డి ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ జట్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతిక్రిష్ణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బందారు ఆగిరెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువ నాయకులు డా. మల్గారి వైభవ్‌రెడ్డి, పెద్దోళ్ల దయాకర్, ఈర్లపల్లి మాజీ సర్పంచ్‌లు మున్నూర్ నర్సింహులు, ముత్తంగి రాజశేఖర్, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు మంగలి యాదగిరి, గుండాల రాములు, వనం మహేందర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు, యువకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కందుకూరులో ఘనంగా మహంకాళమ్మ బోనాలు





కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 13): మండలంలోని కందుకూరు గ్రామంలో ఆదివారం మహంకాళమ్మ, బీరప్ప బోనాలు ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాన్ని నెత్తిన పెట్టుకుని బయలుదేరి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, ఒగ్గు కళాకారుల డోలు, తాళం చప్పుల్లతో బయలు దేరి వెళ్లారు. గ్రామస్తులంతా అమ్మవారి ఆలయానికి చేరుకుని వర్షాలు బాగా కురింపించి ప్రజలకు చల్లని దీవెనలు అందించాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తాళ్ల కార్తిక్,ఎడ్ల ఉదయ్, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎస్‌సీ 16వ దినోత్సవ వేడుకలు



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 13): సీఎస్‌సీ 16 వ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని జూబ్లిహిల్స్ ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఆడిటోరియంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వినేష్ సోర్నమోహన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి 300 మంది ఔత్సాహికులు వీఎల్‌ఈలు ప్రభుత్వ అధికారులు, భాగస్వామి సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డిజిటల్ ఇండియా లక్ష్యాలను సమర్ధంగా అమలు చేస్తూ ప్రజలందరికి డిజిటల్ సేవలను సమానంగా అందించేందుకు సీఎస్‌సీ వ్యవస్థ ఎలా కీలక పాత్ర పోషిస్తుందో ఈ వేడుకల్లో ప్రతిబింబిచారు. కార్యక్రమంలో ఐఏఎస్ అధికారి ఉపకార్యదర్శి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ భవేష్ మిశ్రా, ఐఎఫ్‌సీ కమీషనర్ ఈ సరివస్ డెలవరీ మీసేవా టి.రవికిరణ్, కాత్యాయని దేవి, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సీఎస్‌సీ ద్వారా సేవలందించ డంలో ప్రావిణ్య సాధించిన వీఎల్‌ఈలకు పురస్కారాలతో గౌరవించారు. భాగస్వామి సంస్థల భవిష్యత్ సహాకారాన్ని అందిస్తామని హామి ఇచ్చారు.

# మృతుడి కుటుంబానికి ఆర్ధిక సహాయం



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 13): కేశంపేట మండల కేంద్రంలో ఆదివారం ఆకస్మికంగా మృతి చెందిన బింగి పెంటమ్మ కుటుంబానికి మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి రూ. 5 వేలు, కేశంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్టు గుండ్రాతి రమణగౌడ్ రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతి పాండు గౌడ్, ఎడ్మ హరికిషన్‌రెడ్డి, రొయ్యల అంజయ్య, పోలెపోగు మురళిమోహన్, పోలెపోగు శ్రీధర్, తిమ్మగళ్ల యాదయ్య, తిమ్మగళ్ల అంజనేయులు, బింగి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నత్త నడకన వికారాబాద్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం...!

**▶▶ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించి 2 సంవత్సరాలు కావస్తున్నా పూర్తి కాని వైనం.. ▶▶ ఇల్లు కోల్పోతున్న బాధితులకు అందని నష్టపరిహారం.. ఒక వైపు నిలిచిన పనులు.. ▶▶ ఇప్పటి వరకు కేవలం 20 శాతం పనులు పూర్తి.. ఇంకా 80 శాతం పెండింగ్ ▶▶ పాత బ్రిడ్జిపై నిత్యం ట్రాఫిక్ సమస్య ▶▶ సంబంధిత అధికారులు, పాలకులపై అసహనం వ్యక్తం చేస్తున్న స్థానికులు ▶▶ బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలంటున్న వాహనదారులు**



నూతన బ్రిడ్జి నిర్మాణానికి వేసిన పిల్లర్లు...

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 13): వికారాబాద్ పట్టణానికి రోడ్డు రవాణా సమస్యలను పరిష్కరించేందుకు గత ప్రభుత్వ హాయంలో రూ. 96 కోట్ల విలువైన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి దాదాపు 2 సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా కేవలం 20 శాతం మాత్రమే పనులు పూర్తి కావడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ బ్రిడ్జికి నిధులను అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించి పనులకు శ్రీకారం చుట్టారు. మొదట్లో వేగంగా ప్రారంభమైన పనులు, త్వరితగతిన పూర్తి చేస్తారనే ప్రజల్లో ఆశలు నెలకొన్నాయి. కానీ అసలు నిర్మాణం ప్రారంభమై రెండేళ్లు కావస్తున్నా ఈ దశలో ఇంకా 80 శాతం పనులు మిగిలి ఉండటం ప్రజలు ప్రభుత్వంపై అసహాయం వ్యక్తం చేస్తున్నారు.

★ ప్రమాదాలకు వేదికైన పాత బ్రిడ్జి..

వికారాబాద్ నుండి హైదరాబాద్‌కు వెళ్లాలంటే ఒకే ఒక్క మార్గం పాత బ్రిడ్జి. ఈ బ్రిడ్జి నుండే రోజుకు వేల సంఖ్యలో రాకపోకలు కొనసాగిస్తారు. కొన్ని సందర్భాలలో బ్రిడ్జిపై ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే పూర్తిగా రాకపోకలు నిలిచిపోతాయి. అదేవిధంగా బ్రిడ్జిపై తరుచూ రోడ్డు ప్రమాదాలు జరగడంతో వాహనదారులకు ఆటంక కలుగుతుంది. అంతేకాకుండా ఈ బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో బ్రిడ్జిపై రంధ్రాలు కూడా పడిన సంఘటనలు ఉన్నాయి. నూతన బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తెస్తే రవాణా సమస్య పరిష్కారం అవుతుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

★ చెల్లించని నష్ట పరిహారం.. నిలిచిన పనులు..!

బ్రిడ్జి నిర్మాణ మార్గంలో ఉన్న సుమారు 18 మంది నివాసదారులను ఇళ్లను ఖాళీ చేసి బయటకు తరలించాల్సిన అవసరం ఏర్పడింది. దీనిపై సంబంధిత ప్రభుత్వం ఇప్పటికీ వారికి నష్టపరిహారం చెల్లించలేదని బాధితులు తెలుపుతున్నారు. దీంతో నష్టపోతున్న బాధితులకు ఇప్పటి వరకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించకపోవడంతో వారు ఇళ్లను ఖాళీ చేయకపోగా అటువైపు బ్రిడ్జి పనులు నిలిచిపోయాయి.

★ ఆర్ అండ్ బి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి..

బ్రిడ్జి నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని గుర్తించి జిల్లా ఆర్ అండ్ బి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పనులను యుద్ధప్రాతిపదిక సాగించాలని స్థానికులు కోరుతున్నారు. ముందుగా ఇళ్లనుకోల్పోతున్న బాధితులకు నిష్టప రిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలంటున్నారు. ఇప్పటి వరకు బాధితులకు నష్టపరిహారం చెల్లించి వారిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్లను ఖాళీ చేయించినట్లు అయితే నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకం కలిగేది కాదని తెలుపుతున్నారు. బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించి 2 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థలాన్ని స్వాదీనం చేసుకోకపోవడం విడ్డూరంగా ఉందని మండిపపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రతి భారతీయుడు రాజ్యాంగ పఠనం చేయాలి

**▶▶ మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ▶▶ బోడుప్పల్లో 334వ వారం అంబేద్కర్‌కు జ్ఞానమాల సమర్పణ**

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 13): ప్రతి భారతీయుడు విధిగా రాజ్యాంగ పఠనం చేయాలనిమేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 334వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాపోలు రాములు,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహారెడ్డి,మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేసి రూపొందించిన మన రాజ్యాంగం ఫలితంగానే ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా భిన్నత్వంలో ఏకత్వంగా, స్వేచ్ఛగాప్రజాస్వామ్యం, సమాన హక్కులను కలిగి ఉన్నామని అన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలితంగానే మనకు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని,నేటి యువకులు రాజకీయ నాయకులు ప్రతి భారతీయుడు



రాజ్యాంగాన్ని తప్పనిసరిగా చదవాలని సూచిస్తూ 334 వారాలుగా విజయవంతంగా అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పిస్తూ ఆయన ఆశయాల కోసం కృషి చేస్తున్న నత్తి మైసయ్యను పలువురు నాయకులు అభినందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుర్రాల వెంకటేష్ యాదవ్, పులకండ్ల జంగారెడ్డి, రాసాల వెంకటేష్ యాదవ్, బొమ్మక్ కళ్యాణ్ కుమార్,అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు బండారి సాయి,గరుగుల యాకయ్య,సవరపు బయన్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రేడింగ్ టెస్ట్ (బెల్టస్ట్) నిర్వాహణ...సర్టిఫికెట్ల ప్రదానం



కీసర, మేజర్ న్యూస్ (జులై 13): దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కుందనపల్లి సాయికృప కాలనిలో కరాటే నేర్చుకుంటున్న విద్యార్థులకు గ్రేడింగ్ టెస్ట్ (బెల్టస్ట్) జరిగింది. కరాటే మాస్టర్ చీర్యాల జంగయ్య సన్ బుడోకాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రేడింగ్ టెస్ట్ కి ముఖ్య అతిధిగా సుర్వి వెంకటేష్ గౌడ్ విచ్చేసి సర్టిపికెట్లు బెల్టులు అందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు కరాటే నేర్చుకుంటుప్పటి నుండి చాలాక్రమశిక్షణ తో ఉంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. చాలా హుషారుగా ఆక్టివగా ఉంటున్నారని కరాటే ఉత్సహంను ఇవ్వడమే కాకుండా అత్మస్థైర్యంను ఇస్తుందన్నారు. అతిధి సర్వీ వెంకటేష్ గౌడ్ గారు మాట్లాడుతూ కరాటే శిక్షణ చిర్యాల్ జంగయ్య సారథ్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు వివిధ టోర్నమెంట్ లో ఎన్నో పతకాలను సాధించారని తెలియజేశారు. తాను భవిష్యత్ లో మీ ఆకాడమికి అండగా ఉంటూ తగు సహాయసహకారాలు అందిస్తానని తెలియజేశారు. విద్యార్థులు ఇదే ఉత్సహంతో రానున్నా టోర్నమెంట్లలో పాల్గొని తప్పకుండ విజయం సాధిస్తారని తనకు నమ్మకం ఉందన్నారు.

# నేడు పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయానికి మంత్రి కొండా సురేఖ పర్యటన



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 13): నేడు కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పర్యటించనున్నట్లు పాంబండ ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య తెలిపారు. ఆదివారం పాంబండ ఆలయ ప్రాంగణంలో విలేకరులతో వారు మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసేందుకు మంత్రి కొండ సురేఖ విచ్చేయునున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి భక్తులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపిటిసి ఆనందం, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగని ఎల్లయ్య, తమ్మలి రామచంద్రయ్య, భరత్ కుమార్ రెడ్డి, నాయకులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, రవీందర్, జోగు వెంకటయ్య గౌడ్, దామోదర్ రెడ్డి, బాల్ రెడ్డి, నరసింహులు, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, ప్రభాకర్, రఘు, నరసింహులు, అమృతయ, లాలయ్య, మొగులయ్య, బాలకృష్ణ, బక్కని శ్రీనివాస్, వెంకట్, విష్ణు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలి

## మందకృష్ణ సభను విజయవంతం చేద్దాం




పూడూర్ మేజర్ న్యూస్ (జూలై 13): ఈనెల 15న వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే మందకృష్ణ సభకు భారీగా తరలి రావాలని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు ఏసు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని మేడిపల్లి కలాన్ గ్రామంలో మండల ఇన్చార్జి చిట్టిగడ్డ కృష్ణ మాదిగ తో కలిసి వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. వికలాంగులకు 4000 నుంచి 6000, వితంతువులకు 2000 నుంచి 4000 పింఛనువెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున రాస్తారోకోలు ధర్నాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈనెల15వ, తేదీన వికారాబాద్ జిల్లాకు వస్తున్న మందకృష్ణ మాదిగ సభకు పెద్ద ఎత్తున పింఛన్ దారులు భారీగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నర్సింహా శేఖర్ దిలీప్ సుధాకర్ శ్రవణ్ రామకృష్ణ మరియు మేడిపల్లి కాలాన్ గ్రామ అధ్యక్షుడు శశిధర్ విహెచ్పిఎస్ అధ్యక్షుడు సానువల్లిభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్లు



పరిగి మేజర్ న్యూస్ (జులై 13): పరిగి పట్టణంలోని ఆదివారం జరిగిన మైసమ్మ బోనాల ఉత్సవాల్లో భాగంగా మాసమ్మ దేవాలయంలో మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్లు కుడుముల యాదయ్య, గణేమోని శ్రీనివాస్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

# సబితా ఇంద్రారెడ్డి కృషితోనే నబిల్ కాలనీ రోడ్డు పనులు : షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 13):జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట గ్రామం నబీల్ కాలనీ నుండి మల్లాపూర్ వరకు రోడ్డు నిర్మాణం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి కృషి కీలకమని జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ అన్నారు. ఈ సందర్భంగా షర్ఫుద్దీన్ హమేద్ ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ నవీన్ కాలనీ నుండి మల్లాపూర్ వరకు రోడ్డు నిర్మాణ ప్రాజెక్టు స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించడంతో పాటు, ఈ ప్రాంతంలో ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. ఈ రోడ్డు కోసం, ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి జల్ పల్లి మున్సిపాలిటీ అసిస్టెంట్ ఇంజనీర్ తో కలిసి డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ డిపీఆర్ తయారు చేయించారన్నారు. ఈ డిపిఆర్ ని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (ఎంఏ,యుడి) డిపార్ట్మెంట్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్‌లకు అధికారికంగా సమర్పించాలని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం కోసం త్వరలో నిధులు మంజూరు అయ్యేలా తనవంతు కృషిని పూర్తి స్థాయిలో చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే, కొత్తపేట గ్రామం పరిసర ప్రాంతాల కాలనీ వాసులకు స్థానిక వ్యాపారులు,విద్యార్థులు, సామాన్య ప్రజలకు రవాణా సౌలభ్యం గణనీయంగా మెరుగుపడుతుందని సూచించారు. ఈ ప్రాంతంలో రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ తరపున, ఈ రోడ్డు కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే, ఈ ప్రాజెక్టు విజయవంతంగా పూర్తి కావడానికి అధికారులు, ప్రభుత్వ శాఖ సహకారం అందిచాలని విజ్ఞప్తి చేశారు. జల్ పల్లి కొత్త పేట గ్రామ అనుబంధ కాలానీల ప్రజల రవాణా సౌకర్యం మెరుగుపడతాయని ఆశిస్తున్నాము. ఈ రోడ్డు కోసం నిధులు మంజూరు కాగానేమీడియా సహకారంతో ఈ సమాచారం స్థానిక ప్రజలకు చేరవేయబడుతుందని అన్నారు. మీ అందరి సహకారాన్ని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఖైసర్ బామ్, అబ్దుల్లాహ గాలిబ్,అబ్దుల్లా,ఆరిఫ్ అలీ, అజీమ్ ఖాన్, ఫైసల్ ఖాన్, సలీం, కరీం భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# బిపిఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత




బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 13): క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు పలువురు నేతలు బహుమతులు అందజేశారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామం లో భీమ్ రావు ప్లే గ్రౌండ్ భీమ్రావు కమిటీ ఆధ్వర్యంలో బిపిఎల్ సీసన్-2 క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు పలువురు నాయకులు కలిసి కాంటెస్టెడ్ కార్పొరేటర్స్ తిమ్మని గిరీష్, కొప్పుల రాజు, బాల్నింగని జంగయ్య, వంగేటి అశ్వినరెడ్డి, చీగిరింత దయాకర్ రెడ్డి బొంద్ర లక్సమాన్ దాస్ శ్రీరాములు చేతుల మీదగా మొదటి బహుమతీ ట్రోపీ తోపాటు బహుమతులు అందజేశారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు బీంరావ్ కమిటీ నర్సింగ్, సురేష్, ప్రవీణ్, ప్రశాంత్, నరేష్, నేతృతంలో జరిగిన టోర్నమెంట్లో దాదాపు అయిదారు జట్లతో పోటీపడి విజేతగా గెలిచి నిలిచిన వారిని మనస్పూర్తిగా అభినందించారు.

# అమ్మ దయతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 13): బోనాల ఉత్సవాల సందర్భంగా ఆదిపరాశక్తి

## శ్రీరామ కాలనీ బోనాల ఉత్సవాలలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి

అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి కోరుకున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో బోనాల ఉత్సవాల సందర్భంగా పోచమ్మ ఆలయంలోని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. ఆషాడ మాసంలో హిందువులు ఎంతో పవిత్రంగా అమ్మవారికి బోనాలు సమర్పించి, జాతర ఉత్సవాలు జరుపుకుంటారన్నారు. బోనం అంటే నైవేద్యం అని అమ్మవారికి భక్తులు ఎంతో భక్తితో బోనాన్ని నైవేద్యంగా సమర్పిస్తారని అన్నారు. ఈ బోనాల పండుగ తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మన్న రవికుమార్, మాజీ కౌన్సిలర్ బుడుమల యాదగిరి, బాబు, పాండు, బిక్షపతి, మహిళ నాయకురాలు శాంతమ్మ, కాలనీ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై ఎల్బీనగర్ ఎస్ఓటి,మీర్ పేట్ పోలీసులు దాడి...

## ★ నికార 4.54 లక్షల పైగా నగదు 8 మంది అరెస్ట్

బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 13): బడంగ్ పేట్ లో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి 8 మందిని అరెస్ట్ చేసిన ఘటన శనివారం రాత్రి మీర్ పేట పోలీస్ స్టేషన్లో చోటు చేసుకుంది. మీర్ పేట్ ఎస్ హెచ్ ఓ ఇన్స్పెక్టర్ నాగరాజ్ తెలిపిన వివరాలు ప్రకారం... బడంగ్ పేట్ లోని ఆర్.ఎం.ఆర్ కాలనీలో శనివారం రాత్రి దాదాపు 7:00 సమయంలో విశ్వాసనీయ సమాచారం రాగ ఎల్బీనగర్ ఎస్ఓటి సిబ్బంది తోపాటు మీర్ పేట్ పోలీసులు పేకాటా స్థావరంపై మెరుపు దాడి చేసి జూదమాడుతున్న ఎనిమిది మందిని రేడ్ హ్యాండెడుగా అరెస్టు చేసి, వారి దగ్గర ప్లేయింగ్ కార్డులు రెండు సెట్లు, నికర నగదు 4,54,3000 తోపాటు 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని,వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెల్లడించారు.



# మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మన్నె వెంకటేష్





శంకరపల్లి మేజర్ న్యూస్ (జూలై 13) శంకర్పల్లి మండల బీసీ సంఘం అధ్యక్షుడిగా మోకిల గ్రామానికి చెందిన మన్నే వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రోజున జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య చేతుల మీదుగా మన్నె వెంకటేశ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. నూతనంగా ఎన్నికైన మన్నె వెంకటేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరమత కృషి చేస్తానని తెలిపారు. తనకు మండల బీసీ సంఘం అధ్యక్షునిగా అవకాశాన్ని కల్పించిన ఆర్ కృష్ణయ్య, బండమీది వెంకటయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బండమీది వెంకటయ్య మాట్లాడుతూ నూతనంగా మండల అధ్యక్షుడుగా నియామకమైన మన వెంకటేష్ కు అభినందనలు తెలిపారు. బిసి సంఘం అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. విజయ సంఘం మండల ఉపాధ్యక్షుడిగా వడ్ల నరసింహ చారి, ప్రధాన కార్యదర్శిగా మంగలి సంపత్ కుమార్ లు నియామకమయ్యారు.

# రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



శంకరపల్లి మేజర్ న్యూస్ (జులై 13) రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శంకర్పల్లి మండలం కొండగల్ రైల్వే గేటు వద్ద చోటుచేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ హరిప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం కొండగల్ రైల్వే గేటు సమీపంలో సుమారుగా 50 నుండి 60 సంవత్సరాలు గల గుర్తుతెలియని వ్యక్తి రైల్వే గేటు వద్ద పట్టాలు దాటుతుండగా అటువైపు నుండి వస్తున్న రైలు ఢీకొట్టింది. రైలు ఢీ కొనడంతో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి సంబంధించిన వివరాలు ఇంతవరకు ఏమీ తెలియలేదని తెలిపారు. మృతుడి కుడిచేతుపై 8 చుక్కల పచ్చబొట్టు, ఎడమ చేతుపై ఈనాడు అని పచ్చబొట్టుతో రాసి ఉందని తెలిపారు. మృతుడి ఒంటిపై నలుపు రంగు ప్యాంటు, లేత నీలం రంగు హాఫ్ షర్ట్ ఉందని రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కాలనీలో పర్యటించిన ఏఐసీసీ కోఆర్డినేటర్ రాఘవేందర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ (జులై 13): ఐదో డివిజన్ వినాయక హిల్స్ కాలనీలలో కాంగ్రెస్ నేత పర్యటించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ వినాయక హిల్స్ ఫేస్ 1 కాలనీలో పర్యటించి కాలనీలో ఉన్న డ్రైనేజీ, స్ట్రీట్ లైట్ సమస్యలను కాలనీ వాళ్ళని అడిగి తెలుసుకొని తక్షణమే ఈ సమస్యలకు పరిష్కారాన్ని చూపుతానని ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎదుల్ల ప్రతాప్ రెడ్డీ, కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, కాలనీ కార్యవర్గ సభ్యులు రాంజీ నాయక్, వెంకటేష్ గౌడ్ యూత్ అధ్యక్షుడు వినోద్ నాయక్, రామ్ రెడ్డి, ,సందీప్ రెడ్డీ నరసింహ తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అప్రమత్తతోనే సంపూర్ణ రక్షణ

▶▶ వాతావరణ పరిస్థితులపై ముందస్తు సమాచారం ▶▶ పలు యాప్‌లను తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం






కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 13): వాతావరణ పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలను ముందుగానే పసిగట్టే వీలుంది. పిడుగు, వర్షాలు, ఈదురుగాలులు లాంటి ప్రమాదాలను ముందే తెలుసుకోవచ్చు. పిడుగు ఎప్పుడు, ఎక్కడ పడుతుందో తెలియక ప్రజలు, మూగజీవాలు మృత్యువాత పడుతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాలను ముందుగానే తెలుసుకునేందుకు దామినీ, మేఘదూత్, రెయిన్ అలారం లాంటి యాప్‌లను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్‌లతో ముందుగానే అప్రమత్తమై ప్రమాదాల నుంచి పూర్తి రక్షణ పొందవచ్చు. ఈ యాప్‌లపై అవగాహన లేని ప్రజలు ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో ప్రతీ ఏటా పదుల సంఖ్యలో ప్రజలు, మూగజీవాల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.

దామినీ యాప్

పిడుగు ఎప్పుడు ఎక్కడ పడుతుందో ముందుగానే పసిగట్టడం దామినీ యాప్ లక్షణం. సాధారణంగా వర్షాకాలంతో పాటు ఏప్రిల్, మే నెలల్లో పిడుగులు పడటం సహజం. వ్యవసాయ పనుల హడావిడిలో రైతులు పిడుగు పడే సమయంలో దగ్గర్లోని ఎత్తయిన చెట్ల కిందికో, ఇతర ప్రదేశాలకు వెళ్తుంటారు. అవి అంత సురక్షితం కాదని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో రైతులను అప్రమత్తం చేసేదే దామినీ యాప్. దీనిని గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇది సమీపంలోని 20 కిలో మీటర్ల దూరంలో 5 నుంచి 20 నిమిషాల్లో ఎక్కడ పిడుగు పడుతుందో అప్రమత్తం చేస్తుంది. దీంతో ప్రమాదం ముందుగానే పసిగట్టి సురక్షిత ప్రాంతాలకు వెళ్లొచ్చు.

మేఘదూత్ యాప్

ఈదురు గాలులు, వాతావరణ సమతుల్యతను ముందుగానే పసిగట్టే సమగ్ర సమాచారం అందించేందుకు మేఘదూత్ యాప్ దోహదపడుతుంది. పంట పొలాలకు ఎరువులు అందించాల్సిన సమయంలో లేదా వరి కోతల సందర్భంగా రైతులకు నష్టం చేసేవి వర్షాలే. దీన్ని తప్పించుకునేందుకు భారత వాతావరణ శాఖ మేఘదూత్ యాప్‌ను తీసుకొచ్చింది. గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుంటే తాజా సమాచారం తెలిసిపోతుంది. రాబోయే 5 రోజుల్లో వాతావరణ మార్పులు, వర్ష సూచనలతో పాటు ఆకాశం మేఘావృతం అవుతుందా, లేదా గాలులు ఏ మేరకు ఎక్కడి నుంచి ఎక్కడికి ఏ దిశగా వీస్తాయో తెలుసుకోవచ్చు.

రెయిన్ అలారం

చుట్టూ 20 కిలో మీటర్ల దూరంలో ఎప్పుడు ఎక్కడ వర్షం పడుతుందో ముందుగానే తెలుసుకునేందుకు రెయిన్ అలారం యాప్ దోహదపడుతుంది. ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్‌లో రెయిన్ అలారం అని ఇంగ్లీష్‌లో టైప్ చేస్తే ఈ యాప్ కనిపిస్తుంది. వినియోగదారుడు అందించిన వివరాల మేరకు అతను ఉన్న ప్రాంతానికి సమీపంలో 20 కిలో మీటర్ల దూరంలో ఎక్కడ వర్షం పడే సూచనలు ఉన్నాయో సమగ్ర సమాచారం క్షణాల్లో అందిస్తుంది. దీంతో వర్షం ముప్పు నుంచి ముందే జాగ్రత్త పడే అవకాశం ఉంటుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తున్న సమయంలో అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎత్తయిన ప్రదేశాలు, చెట్ల కింద ఉండకుండా, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలి. సెల్‌ఫోన్‌లో మాట్లాడొద్దు. విద్యుత్ సరఫరా అయ్యే ఇనుము, రాగి, ఇత్తడి, అల్యూమినియం లాంటి వస్తువులను తాకొద్దు ఇలా తగు జాగ్రత్తలు తీసుకుంటే పిడుగు పాటు నుంచి పూర్తి రక్షణ పొందవచ్చునని నిపుణులు చెబుతున్నారు.

## అంబేద్కర్ 180వ జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొన్న కీసర సీఐ శ్రీనివాస్

- యువతను పెడు దారుల్లోకి పోనివ్వం - గ్రామాల్లో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు చేపడతాం



కీసర, మేజర్ న్యూస్ (జూలై 13):మండల కేంద్రంలోని కీసర చౌరస్తా వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కీసర పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాస్ ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ 180వ జ్ఞానమాల కార్యక్రమం సంఘం మండల అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్ అధ్యక్షతన, మండల ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ కస్తూరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ %-% "బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరణలోకి తీసుకురావాలి. ఆయన ప్రపంచంలోనే గొప్ప మేధావి, మన రాజ్యాంగ నిర్మాత" అని అన్నారు.

రాజ్యాంగం పై అవగాహన %-% డ్రగ్స్ పై పోరాటం

ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు మన బాధ్యతలు, విధులపై కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి వారం నిర్వహించే జ్ఞానమాల కార్యక్రమంలాగే, పీఎస్ ప్రతి గ్రామస్థాయిలో డ్రగ్స్‌పై పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

ఫిట్నెస్ శిబిరాలతో ఆరోగ్య ప్రోత్సాహం

"సరూర్‌నగర్, మలక్‌పేట పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించినప్పుడు ఫిజికల్ ఫిట్నెస్ క్యాంపులు చేపట్టాను. ఇక్కడ కూడా ఖర్చు అయినా సొంతంగా ఇలాంటి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తాను," అని సీఐ తెలిపారు. యువతను తప్పుదారిలోకి వెళ్లకుండా, క్రీడలతో కూడిన ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రోత్సాహం ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు.అనంతరం డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రం పటం ను జ్ఞాపికగా సీఐ శ్రీనివాస్ కు సంఘం అధ్యక్షుడు సుదర్శన్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో కీసర సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, మండల అంబేద్కర్ సంఘం కోశాధికారి కానుకుంట శ్యామ్ కుమార్, కార్యదర్శులు కట్ట శంకరయ్య, గంగి సుధాకర్, మాజీ ఎంపీటీసీలు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మచ్చాని జంగయ్య యాదవ్, దమ్మాయి గూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మంగళపూరి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ మంచాల రాజలింగం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం శ్రీధర్ రెడ్డి, మచ్చాని జంగయ్య యాదవ్, అడ్వకేట్ బోద శ్రీనివాస్, చినింగని ఆనంద్ రావు, తుడుం యాదగిరి, శీలం మల్లేష్, మంచాల మహేష్, కీసర బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చినింగని బాల్ రాజ్, కాంగ్రెస్ పార్టీ కీసర గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి రవీందర్, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్టుల ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, మాజీ ఉపాధ్యక్షులు గంగి ఆంజనేయులు, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు రాగుల రమేష్, కీసర గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఎర్ర సాయిలు, ప్రధాన కార్యదర్శి తుడుం బాలరాజ్, రాజలింగం ముదిరాజ్, కుర్రి పరమేష్, పూంద్రు నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## 15న చలో వికారాబాద్ విజయవంతం చేయాలి

- వికలాంగుల పెంక్షన్ పెంచాలని - ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు మల్లిఖార్జున్



పెద్దేముల్,మేజర్ న్యూస్ (జూలై 13): వికలాంగుల పెంక్షన్‌లు పెంచాలని కోరుతు ఈ నెల 15న వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు బహిరంగ సభకు వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు మల్లి ఖార్జున్ డిమాండ్ చేశారు.అదివారం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో వికలాంగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగ హజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు , వృద్దులకు , వితంతువులకు పెంక్షన్ పెంపు విషయంలో ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు.వికలాంగుల పెంక్షన్‌ను రూ.6000లు, వృద్దులు, వితంతువుల పెంక్షన్‌ను రూ.4000వేలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో హక్కుల పోరాట సమితి సీనియర్ నాయకుడు కూర యాదయ్య, సుందర్‌మాదిగ, గొర్రె గుట్ట సంగప్ప, ఇస్మాయిల్,చంద్రప్పతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీత్లా పండగ



కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 13): కొడంగల్ మండలంలోని టేకుల్‌కోడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని మోత్కుల బండ తండాలో ఆదివారం సీత్లా పండగను గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. తండాలోని గిరిజన యువతులు, మహిళలు, యువకులు సీత్లా భవానికి ప్రత్యేక నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. వర్షాలు బాగా కురిసి పాడి పంటలు పండాలని, తండావాసులు ఆరోగ్యంగా ఉండాలని, పశు సంపద అభివృద్ధి చెందాలని గిరిజనులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, గుండెనాయక్, రూప్లానాయక్, హర్యానాయక్, రాములునాయక్, పుల్యానాయక్, టాక్ర్యానాయక్, నర్స్యానాయక్, చంద్ర్యానాయక్, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు : భీమిడి జైపాల్ రెడ్డి

- జీవీకే గ్రీన్ హెల్త్ హాస్పిటల్ ఆధ్వర్యంలో దేవరయంజాల్ లో వైద్య సేవలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూలై 13):పేదల ఆరోగ్య సంరక్షణకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం తుముకుంట పురపాలక సంఘ పరిధిలోని దేవరయంజాల్ గ్రామంలో జీవీకే గ్రీన్ హెల్త్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సుమారు 48 మంది గ్రామస్తులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జైపాల్ రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో సీతారామ స్వామి దేవస్థానం ధర్మకర్త నానిగళ్ళ హరి గోపాల్, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు పిన్నింటి ధర్మారెడ్డి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సుతారి గూడెం దుర్గయ్య, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్యూన్యూస్ కార్యాలయంపై దాడి




- గాల్లోకి ఐదు రౌండ్స్ కాల్పులు
- దాడులతో బిసి ఉద్యమాన్ని ఆపలేరు
- హత్యా రాజకీయాలకు భయపడను
- వచ్చేది బీసీ రాజ్యం మాత్రమే
- తీన్మార్ మల్లన్న





మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 13): మేడిపల్లిలోని ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న క్యూన్యూస్ కార్యాలయం పై దాడి,ఎమ్మెల్సీ కవితపైతీర్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనకుగాను జాగృతి కార్యకర్తల దాడి వారిని అడ్డుకునేందుకు మల్లన్న వ్యక్తిగత సిబ్బంది గాల్లోకి ఐదు రౌండ్ల కాల్పులు జరిపినట్లు సమాచారం.అనంతరం ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్నమాట్లాడుతూ..ఆదివారం ఉదయం సుమారుగా 11.30 గంటల సమయంలో క్యూన్యూస్ కార్యాలయం లోకి సుమారు 20మంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తన సిబ్బందిపై దాడిచేసి, పర్నీచర్ ద్వసం చేస్తూ. తీర్మార్ మల్ల డౌన్ డౌన్ నినాదాలతో దాడిచేసి విధ్వసం సృష్టించారని తెలిపారు. నాతోపాటు పలువురికి గాయాలయ్యాయని, వెంటనే గన్ మెన్ దాడి తీవ్రతను గమనించి, వెంటనే గాల్లోకి ఐదు రౌడ్ల కాల్పును జరిపి ఆందోళన కారులను చెదర గొట్టారని తెలిపారు. హత్యాయత్నాలతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరని ఇలాంటి తాటాకు చప్పుళ్లకు బయపడేది లేదని స్పష్టం చేశారు. కంచం మంచం అనే పదం తెలంగాణాల్లో ఊతపధం. నేను చేసిన దాడులకు వ్యాక్యలకు కట్టుబడి ఉన్నాను.నేను ఎం తప్పుడు మాటలను మాట్లాడానో ప్రజలే నిర్ణయిస్తారని, రౌడీల్లా నాపై దాడి చేయడమే కాకుండా మళ్లి నాపై కేసు పెట్టారు. నా కార్యాలయం లో నారక్తాన్ని కళ్లజూశారు. ఈ రక్తం మరకలతోనే ప్రజల్లోకి వెళతానని,ప్రభుత్వం ఈఘటనపై స్పందించాలని అన్నారు.ఈ దాడి ఘటన పై మేడిపల్లి పోలీసులకు పిర్యాదు చేశానని, పోలీసులపై, వ్యవస్థపై మాకు చట్టంపై నమ్మకముందని, న్యాయం జరుగుతుందని నమ్ముతున్ననని తీన్మార్ మల్లన్న అన్నారు. తీన్మార్ మల్లన్న పిర్యాదు మేరకు మల్కాజిగిరి డీసీవపి, ఏసీపీ, క్యూన్యూస్ ఆఫీస్ కు చేరుకుని పరిశీలించి వివరాలను సేకరించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు.

# ఊరూరా అమ్మవార్లకు బోనాల వందనం

**ఉమ్మడి శామీర్ పేట మండలంలో సంప్రదాయంగా బోనాల పండుగ**





శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూలై 13):ఉమ్మడి శామీర్ పేట మండలంలోని గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. డప్పుల దరువులు, శివసత్తుల శబ్దాలతో గ్రామాలు మార్మోగాయి. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనమెత్తి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, ఊరేగింపులు, కోలాటాలతో పండుగ ఉత్సాహంగా కొనసాగింది.మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఉమ్మడి మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన బోనాల జాతరల్లో పాల్గొన్నారు. అమ్మవార్లను దర్శించి పూజలు చేసిన ఆయన, ప్రజలతో కలిసి పండుగ సంబురాల్లో భాగమయ్యారు.గ్రామ పెద్దలు,పోలీసుల చురుకైన సమన్వయంతో పండుగ సజావుగా సాగింది. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందంగా బోనాల ఉత్సవాన్ని జరుపుకున్నారు.

# ఆదిత్య చిల్డ్రన్ హాస్పిటల్‌ను ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య







శంకరపల్లి మేజర్ న్యూస్ (జూలై 13) చిన్నపిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం రోజున శంకర్పల్లి పట్టణ కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య చిల్డ్రన్ హాస్పిటల్ ను సినీ హీరో ఆది సాయికుమార్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వసతులతో, 24 గంటలు చిన్న పిల్లలకు మెరుగైన సేవలు అందించడానికి కార్పొరేట్ స్థాయిలో పట్టణ కేంద్రంలో ఆదిత్య హాస్పిటల్ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిత్య, డాక్టర్ మాధవిలత,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లపై దాడి హేయమైన చర్య

**– బీసి సేన నందిగామ మండల అధ్యక్షులు తోట మహేందర్**



నందిగామ, మేజర్న్యూస్ (జూలై 13): అన్యాయాలు, అవినీతిని నిర్భయంగా ప్రశ్నిస్తూ పేదల పక్షాన నిలుస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై, క్యూ న్యూస్ కార్యాలయంపై ఎమ్మెల్సీ కవిత అనుచరుల దాడి హేయమైన చర్య అని బీసి సేన నందిగామ మండల అధ్యక్షులు తోట మహేందర్ మండిపడ్డారు. రోజురోజుకు మీడియా ప్రతినిధులు, సంస్థల కార్యాలయాలపై దాడులు పెరుగుతున్నాయని, ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే ఇలాంటి దాడులను అరికట్టేందుకు పాలక ప్రభుత్వాలు వెంటనే కఠినవైఖరి అవలంభించాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ కార్యాలయపై ఎమ్మెల్సీ కవిత అనుచరులు దాడి చేసిన ఘటనపై ఆదివారం బీసి సేన మండలాధ్యక్షులు మాట్లాడుతూ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడి యావత్ బీసీల పై జరిగిన దాడిగానే పరిగణించాలన్నారు. లిక్కర్ స్కామ్ లో తిహార్ జైలుకు వెళ్లిన కవిత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తుంగలో తొక్కి యావత్ తెలంగాణ మహిళల మనోభావాలను దెబ్బ తీశారని మహేందర్ విమర్శించారు.మీడియా ప్రతినిధులు, సంస్థలపై దాడులు పునరావృతం అయితే బీసి సేన ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపట్టడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.

# గనాటే రాజును సన్మానించిన మాజీ కౌన్సిలర్



జల్‌పల్లి, మేజర్ న్యూస్ (జూలై 13):బోనాల పండుగ సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర సామాజిక సంఘకర్త గణాటే రాజును ఘనంగా సన్మానించారు. శ్రీరామ కాలనీలో గల ఆలయాలలో నిరంతరం పూజలు, సామాజిక సేవలు చేస్తూ, సంఘ సేవ చేస్తున్నందుకు తమ వంతు సత్కారం అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు భీమ్, ప్రభాకర్, మల్లేష్ తదితరులు ఉన్నారు.